www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
09 జూన్ 2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రెజకీయాలు, సామాజిక
అంశెలపై అవగాహన ఉండి..
రెయగల వెరికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# నూతన మంత్రుల ప్రమాణస్వీకారం



- వివేక్, లక్ష్మణ్ కుమార్, శ్రీహరిలో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్
- హాజరైన సీఎం, మంత్రులు
- 15కు చేరిన మంత్రుల సంఖ్య

కలంజ్యోతి, హైదరాబాద్:
ఎట్టకేలకు తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగింది. రాజ్‌భవన్‌లో నూతన మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరిలు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి వర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు. దీంతో తెలంగాణ మంత్రి వర్గం 15కు చేరింది. మంత్రి వర్గంలో మరో మూడు ఖాళీలు ఉన్నాయి. సామాజిక వర్గాల కూర్పుతో తెలంగాణ మంత్రి వర్గం రెడ్డి 4, ఎస్సీలు 4, బీసీలు 3, వెలమ 1, బ్రాహ్మణ 1, కమ్మ 1, ఎస్టీ 1 నుంచి మంత్రులుగా ఉన్నారు.

## ఆ జిల్లాలకు నో ఛాన్స్

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి. నిజామాబాద్ జిల్లాలకు దక్కని ప్రాతినిధ్యం దక్కలేదు. మైనార్టీలకు మంత్రి వర్గంలో ఛాన్స్ దక్కలేదు. త్వరలోనే మరోసారి మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. పది మందికిపైగా ఆశావహులు మంత్రి పదవి దక్కించుకునేందుకు పోటీపడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంతో పలువురు నేతలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మాల్ రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బుజ్జగింపులకు రంగంలోకి దిగారు మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు వారిని బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# హైదరాబాద్ కు ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు

## నేడు సిట్ ఎదుట హాజరు

**కలంజ్యోతి, హైదరాబాద్** : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి అయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారం సిట్ అధికారుల ఎదుట ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారు.. ట్రావెల్ పర్మిట్ కు సంబంధించిన పత్రాలు ప్రభాకర్ రావుకు అందిన మూడు రోజుల్లోగా విచారణ అధికారుల ఎదుట హాజరు కావాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అమెరికాలో ట్రావెల్ కు సంబంధించిన పత్రాలు రెండు రోజుల క్రితం ప్రభాకర్ రావు అందుకున్నారు. పత్రాలు తీసుకున్న తర్వాత ప్రభాకర్ రావు అమెరికాలో విమానం ఎక్కాడు.. ఆ తర్వాత ఆదివారం రాత్రికి హైదరాబాద్ కు చేరుకున్నారు.

**నేడు సిట్ ఎదుట హాజరు..**

నేడు సిట్ ఎదుట హాజరు కానున్నట్లు ప్రభాకార్ రావు ఇప్పటికే అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే పోలీసుల ఎదుట హాజరై ప్రభాకర్ ఏమి చెప్పబోతున్నాడనేది ఇప్పుడు ఒక హాట్ టాపిక్ గా మారింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి తో పాటు మాజీ అధికారుల పాత్ర గురించి ప్రభాకర్ రావు ఏమి చెప్తాడనేది ఇప్పుడు ఒక ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. గత సాధారణ ఎన్నికలతో పాటు గత ప్రభుత్వంలో జరిగిన మూడు ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన ఫోన్ సంభాషణల మీద ప్రధానంగా ప్రభాకర్ రావుని విచారించబోతున్నారు.. దీంతో పాటుగా అప్పటి ప్రత్యక్ష పార్టీ కాంగ్రెస్ తో పాటు బీజేపీ కి ఆర్థిక సహాయం చేసిన వాళ్లపై నిగా పెట్టి ఆ డబ్బులను పట్టుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా మార్గంలో డబ్బులను బదిలీ చేస్తున్న వారిని పట్టుకొని కేసులు నమోదు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు కొన్ని సెటిల్మెంట్లు చేశారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. మరోవైపు అప్పటి అధికార పార్టీలో అసమతి స్వరం వినిపించిన నాయకులపై కూడా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. మరొకవైపు హైకోర్టు జడ్జిలతో పాటు మీడియా చైర్మన్లు, జర్నలిస్టుల ఫోన్లను కూడా టాప్ చేసినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలంలో మేరకు ఈ విషయాలు బట్టబయలు అయ్యాయి. అదనపు ఎస్పీ భుజంగారావు, తిరుపతన్న తో పాటు ప్రణీతరావు ఇచ్చిన స్టేట్మెంట్లో విషయాలు తేటతెల్లం అయ్యాయి.



**14 నెలల క్రితమే కేసు నమోదు..**

అయితే ప్రభాకర్ రావు చెప్తేనే తాము చేసామని ఈ ముగ్గురు కూడా చెప్పడం జరిగింది. ప్రభాకర్ రావు కనుసన్నుల్లోనే అంతా వ్యవహారం నడిచిందని వెల్లడించారు. 14 నెలల క్రితం ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కావడం జరిగింది. ముందుగా ప్రణీతరావుని అధికారులు అరెస్టు చేసిన తర్వాత భుజంగరావు తిరుపన్నను అధికారులు అరెస్టు చేశారు . ఈ వ్యవహారంలో ప్రభాకర్ రావు పాత్ర వెలుగులోకి వస్తుండడంతో వెంటనే ఆయన అమెరికాకు వెళ్లిపోయారు. తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స కోసం అమెరికాకు వచ్చానని పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చాడు. తాను వీడియో కాన్ఫరెన్స్ లేదా సెల్ కాన్ఫరెన్స్ లో విచారణకు హాజరవుతానని పోలీసులకు రిక్వెస్ట్ పెట్టుకున్నాడు. పోలీస్ అధికారులు మాత్రం తప్పనిసరిగా విచారణ అధికారుల ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు స్పందించకపోవడంతో అతడి పాస్ పోర్ట్ రద్దు చేయించారు.

**అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర వెలుగులోకి!**

మరోవైపు ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించారు. ఇంకొక వైపు ప్రభాకర్ రావుని అమెరికా నుంచి డిపోర్టు చేయించేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ కావాలని హైకోర్టు ఆశ్రయిస్తే అక్కడ చుక్క ఎదురయింది. దీంతో సుప్రీంకోర్టుని ప్రభాకర్ రావు ఆశ్రయించారు. అక్కడ ప్రభాకర్ రావుకు కొంత ఊరట లభించింది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ వెంటనే పునరుద్ధరించి భారత్ కు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలతో ప్రభాకర్ రావు తిరిగి హైదరాబాద్ కు వచ్చారు. సోమవారం సిట్ ఎదుట హాజరు కాబోతున్నారు. ఆయన స్టేట్ మెంట్ ఆధారంగా అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర వెలుగులోకి వచ్చే అవకాశముంది.




### విచారణకు సన్నాహాలు

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కార్యాలయం మళ్లీ మారింది. గత రెండు నెలలుగా వెస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం నుంచి పని చేస్తున్న సిట్‌ను మాసబ్ ట్యాంక్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోకి బదిలీ చేశారు. ఈ కార్యాలయ మార్పుతో కేసు విచారణపై ఉత్కంఠ తీవ్రంగా పెరిగింది. నేడు కీలక సూత్రధారి, మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు సిట్ కార్యాలయం వద్ద విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్రధారి అయిన ఆయన విచారణ మరింత కఠినంగా, విస్తృతంగా సాగనుందని అంచనా వేస్తున్నారు. అయితే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి కొత్త వివరాలు వెలుగులోకి వస్తాయో ఈ విచారణపై అందరి ఆసక్తి పెరిగింది.



## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. మొదటిరోజు ముదిరాజ్ కులస్తులు హోమ పూజ నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, రాష్ట్ర నాయకులు శానబోయిన రాజకుమార్ ముదిరాజ్, నర్సంపేట మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు హంస విజయరామరాజు, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నం రమేశ్, చెన్నారావుపేట మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు చింతకాయల నరేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు ముత్యం యాకయ్య,పెద్దమ్మల రాజేందర్,ముత్యం వీరాస్వామి, ముగ్దంపురం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు బోనగిరి స్వామి,పెద్దమ్మ తల్లి విగ్రహ దాత తూటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, గుడి కమిటీ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.



## చిన్నారులకు దొంతి ఆశీర్వాదం

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : మండంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన వార్డ్ మాజీ సభ్యుడు మేడి సంతోష్ మాధవి కుమారులు రత్విక్, రామ్ గౌడ్, ప్రణీత్ గౌడ్ కు ధోతి కట్టించే కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కలంజ్యోతి
3
సోమవారం 09.06.2025 General News

# ఆ క్యాంటీన్‌లో తింటే ఆస్పత్రిలో చేరాల్సిందే!

- అపరిశుభ్రతకు నెలవు ఆస్పత్రి క్యాంటీన్
- అక్కడ తింటే దావఖానలో చేరాల్సిందే
- ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోని అధికారులు






**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వైద్యాధికారులు, వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది నిత్యం ప్రచారం చేస్తున్నా.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్యాంటీన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నా.. వాటిని పట్టించుకునే నాథుడే లేదని రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి నిత్యం వందలాది మంది రోగులు సాధారణ పరీక్షలకు, ఆస్పత్రిలో వైద్యం పొందేందుకు వస్తుంటారు. అక్కడ రోగులకు ఆహార పదార్థాలు అందించేందుకు ఏర్పాటు చేసిన క్యాంటీన్లో అపరిశుభ్రత తోపాటు దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నా.. దాని నిర్వాహకులు నిర్లక్ష్యం చేయడం వల్ల చాయ్ తాగేందుకు కూడా వీలు లేకుండా పోతుంది. క్యాంటిన్ పై ఆస్పత్రి అధికారులకు ఫిర్యాదులు చేసినా వాటిని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగులు, వారి బంధువులు బయటి హోటళ్లకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల వెంట ఉండే అటెండెన్స్ త్వరగా బయట హోటళ్లలో ఏదో ఒకటి తినేసి పేషెంట్ వద్ద ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ రోగులు మాత్రం ఇక్కడి క్యాంటిన్ లో భోజనం చేసి మరింత రోగాల పాలు అవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాలను తయారులోనూ వాడే నూనె కూడా కల్తీ కావడం వల్ల అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నిర్వాహకులపై చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ లైసెన్స్ రద్దు చేయాలని రోగులు, అటెండెన్స్ కోరుతున్నారు.



## చేప ప్రసాదం పంపిణీలో అపశృతి

- మెదక్ జిల్లాకి చెందిన సత్యనారాయణ (75) వృద్ధుడు మృతి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో అపశృతి చోటుల చేసుకుంది. చేప ప్రసాదం కోసం వచ్చిన వృద్ధడు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. మెదక్ జిల్లాకు చెందిన సత్యనారాయణ (75) అనే వృద్ధుడు చేప ప్రసాదం తీసుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూ లైన్‌లో నిలబడి ఉన్న సమయంలో హఠాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే వైద్యులు ఆయనను పరీక్షించి వెంటనే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేశారు. అయితే అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. గుండెపోటుతో ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సత్యనారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.

## మంత్రివర్గంలో శ్రీహరికి చోటు

### హర్షం వ్యక్తం చేసిన రాజేందర్



**కలంజ్యోతి, నర్సాపూర్ :** రాష్ట్ర మంత్రిగా శ్రీహరి ముదిరాజ్ కి మంత్రివర్గంలో చోటు దక్కినందుకు హత్నూర మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన శ్రీహరికి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కట్టాయ్యపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారులు లక్క నాగరాణి-రాజు, జిడ్డి తిరుమల-ప్రవీణ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ దశాబ్దకాలం తర్వాత నిరుపేదలు సొంతింటి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి, ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని, త్వరలోనే అర్హులైన వారందరికీ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ బాధవత్ విజేందర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, అక్కల్ చెడ గ్రామ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వీరన్న, భూక్య సురేష్, చెవ్వ వెంకన్న, శుభాన్, గుగులోత్ నాని, ఒంటరి అశోక్, పడిదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మాగంటి అంత్యక్రియలు

### ఫిల్మ్ నగర్ మహా ప్రస్థానం వరకు అంతిమయాత్ర

### ప్రభుత్వ లాంఛనాలతో గోపినాథ్ అంత్యక్రియలు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు ముగిశాయి. ఆయన మృతదేహాన్ని చూసేందుకు పెద్దసంఖ్యలో అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మాదాపూర్‌లోని ఆయన నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర, జూబ్లీహిల్స్ మహాప్రస్థానం వరకు సాగింది. ఈ సందర్భంగా మాదాపూర్ నీరూస్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్ నంబర్ 45, ఫిల్మ్‌నగర్ వంటి ప్రధాన ప్రాంతాల గుండా యాత్ర సాగింది. అంతిమ యాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాగంటి పాడెను స్వయంగా మోస్తూ గౌరవం తెలిపారు. అభిమానులు తమ నాయకుడిని చివరిసారి చూడాలని భారీగా తరలివచ్చారు. ఫిల్మ్ నగర్ మహా ప్రస్థానంలో అధికార లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ నెల 5వ తేదీన గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మాగంటి గోపినాథ్, ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు కూడా మాగంటి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మంత్రి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి సహా పలువురు ప్రముఖులు మాగంటికి శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపినాథ్ ఆకస్మిక మృతితో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో దిగ్భ్రాంతి నెలకొంది. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు, ప్రజలు సోషల్ మీడియా వేదికగా తమ సంతాపం తెలిపారు.

# పేదింటికీ పండుగ రోజు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు పండుగ రోజులని కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఆదివారం ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ చేసిన నిర్మాణ పనులు ప్రారంభించారు. మండల కేంద్రంలో చెవ్వ సంగీత-మల్లిఖార్జున్, పిట్టల సాంబాలక్ష్మి, దూపటి సరళకు చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు, ఉప్పరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ చేసి, మంజూరు ఇంటి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతిటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లను మంజూరుచేస్తున్నదన్నారు. అర్హులందరికీ మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, ధోని కమలమ్మ, ఉప్పరపల్లి, గ్రామ అద్యక్షుడు తిరుపతిరెడ్డి, అందే వెంకటేశ్వర్లు, జయేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, కొల విజయ్, గుగులోత్ నాని, రాజు, శివ, మహిళలు పాల్గొన్నారు.



# అపూర్వ సమ్మేళనం

- 25 ఏళ్లకు కలుసుకున్న స్నేహితులు
- రుద్రంగిలో 1999–2020 పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు
- సమ్మేళనంలో కలుకుని ఆత్మీయ పలకరింపులు..



**కలంజ్యోతి, రుద్రంగి :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. దాదాపు 25 ఏండ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసి పోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసు కుంటూ సందడిగా గడిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రలోని ప్రభుత్వ పాఠశా లలో చదివిన 1999 2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులను 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను అనుభవాలను గుర్తు చేసుకున్నామని తెలిపారు. స్నేహితులు ఇలా కుటుంబాలతో కలిసి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గురువులు చెప్పిన విధంగా చదువుకొని ప్రభుత్వ ప్రైవేట్ జాబ్స్ సొంత వ్యాపారాలు చేసుకుంటూ బిజీగా ఉన్న తాము ఇలా ఒకరోజు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. తమ బ్యాచ్ తరపున ఎన్నో సేవ కార్యక్రమలు చేసినట్టు తెలిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మర్రిపెల్లి అంతయ్య, రావికంటి పవన్ కుమార్లను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కొంతమంది స్నేహితులు, గురువులు మృతి చెందిన వారిని తలుచుకొని వారికి నివాళులర్పించారు. సుమారు 65 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.



## వయ్యారాలు వలకబోస్తున్న అషిక

కన్నడ బ్యూటీ అషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నందమూరి కల్యాణ్ రామ్ నటించిన 'అమిగోస్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఈ బ్యూటీ. తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. అలాగే తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కింగ్ నాగార్జున సరసన 'నా సామి రంగా' చిత్రంలో నటించింది. ఈ మూవీలో ఈ భామ, యాక్టింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక రీసెంట్‌గా కన్నడ స్టార్ హీరో సిద్ధార్థ్ సరసన 'మిస్ యూ' మూవీలో నటించింది. అయితే ఈ చిత్రం కోలీవుడ్‌లో హిట్ టాక్ తెచ్చుకున్నప్పటికీ తెలుగులో మాత్రం డిజాస్టర్‌గానే మిగిలింది. ప్రస్తుతం ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమాలో నటిస్తోంది. కాగా.. నిత్యం సోషల్ మీడియాలో తన గ్లామర్ డోస్‌తో అమాంతం కుర్రకారును రెచ్చగొతున్న అషికా తాజాగా తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పింక్ శారీలో వయ్యారాలు వలకబోస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో ఉన్న పిక్స్‌కు క్యూట్ స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన మేడం సార్ మేడం అంతే అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



